వైభవంగా వసంతోత్సవం

- పల్లకీ సేవలో శివపార్వతులు
- తీరొక్క పూలతో స్వామివారికి అలంకరణ
- ఘనంగా సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు

పాలకుర్తి, మార్చి10 : మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు ఆదివారం రాత్రి సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి క్షీరగిరి క్షేత్రంలో అర్చకులు పల్లకీ సేవ నిర్వహించారు. పుష్పయాగం, డోలారోహణం, సదస్యం, వసంతోత్సవాన్ని అంగరంగ వైభవంగా కొనసాగించారు. సోమేశ్వరుడు, లక్ష్మీనర్సింహస్వామి ఉత్సవ విగ్రహాలను పల్లకీలోని ఉయ్యాలలో ఉంచారు. అర్చకుల వేదమంత్రోచ్ఛారణ మధ్య స్వామి వారలను జోఅచ్చుతానంద జోజోముకుంద.. అంటూ భక్తి గేయాలు ఆలపించడంతో పరవశించిపోయారు. గులాబీ, చామంతి, మల్లె, బంతి, సంపెంగ, కనకాంబరం, సన్నజాజి, విరజాజి, గన్నేరు పూలతో స్వామి వారిని అలంకరించారు. స్వామివారల అలంకారాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు వసంతోత్సవాన్ని తిలకించారు. రంగులు చల్లుకున్నారు. ప్రత్యేక పూజలు అర్చనలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వణాధికారి భాగం లక్ష్మీప్రసన్నకుమారి, అర్చకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వసంతోత్సవంలో పాల్గొన్న భక్తులు

స్వామివారికి పల్లకీ సేవలో అర్చకులు

ఉత్సవమూర్తులకు అభిషేకం చేస్తున్న అర్చకులు

ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు

పాలకుర్తి : సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఆలయ ఆవరణలో అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. శివ పార్వతులతోపాటు లక్ష్మీనర్సింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించారు. అభిషేకాలు, అర్చనలతో వేడుకలు నిర్వహించారు.. ఈ సందర్భంగా స్వామివారలను భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు దేవగిరి లక్ష్మన్న, డీవీఆర్ శర్మ, అనిల్‌శర్మ, మత్తగజం నాగరాజు, గంగు నవీన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

నర్మెట, మార్చి 10 : మండలంలోని మచ్చుపహాడ్ నాయిని గుట్టపై వెలసిన పద్మావతి ఆలివేలుమంగ సమేత శ్రీనాయిని వేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని శివ రాత్రి పర్వదినంను పురస్కరించుకొని శని వారం వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఆదివారం గుట్ట కింద ఆంజనేయస్వామి విగ్రహానికి చందనం వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఉమ్మడి మచ్చుపహాడ్ గ్రామాల పరిధి ప్రజలు వనభోజనాలకు వచ్చి స్వామి వార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తాజా మాజీ సర్పంచ్ శివరాజ్ తెలిపారు. పాడి పంట సమృద్ధిగా పండాలని భగవంతుడిని ప్రార్థించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.

అదేవిధంగా ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పెద్ది రాజిరెడ్డి వెంకటేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

మానవతామూర్తి సావిత్రిబాయి పూలే

వర్ధంతిలో వక్తలు

రఘునాథపల్లి, మార్చి 10: విద్యతోనే సమాజంలో మహిళలు అభివృద్ధి చెందుతారని విద్యాలయాలు స్థాపించిన సావిత్రిబాపూలేను ఆదర్శంగా తీసుకోవాలని వెల్ది మాజీ సర్పంచ్ కొయ్యడ మల్లేశ్ అన్నారు. సావిత్రిబాయిపూలే 127వ వర్ధంతిని ఆదివారం మండల కేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లేశ్ మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే గొప్ప సంఘ సంస్కర్తగానే కాక విద్య ద్వారానే స్త్రీకి విముక్తి కలుగుతుందని ప్రచారం చేసిన మహనీయురాలని కొనియాడారు. భర్త జ్యోతిరావుపూలే సహకారంతో 1848 జనవరి 1న పూణెలో మొదటిగా బాలికల పాఠశాలను ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు. అనంతరం జిల్లాకు చెందిన స్టూడెంట్ మేనేజ్‌మెంట్ హాస్టల్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి గురువులను వారు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జేరిపోతుల సుధాకర్, రడపాక ఆదాం, కోతి విజయ్, గద్దల కిశోర్, కంతి సిద్ధిరాములు, జేరిపోతుల రాజశేఖర్, షాడ మల్లేశ్, ముసిపట్ల నరేందర్, కత్తి మొగిలి, కేశవకృష్ణ, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థినికి కడియం ఫౌండేషన్ సాయం

ఆర్థిక సాయం అందిస్తున్న కడియం కావ్య

చిల్పూరు, మార్చి10 : నర్సింగ్ కోర్సు చదువుకునేందుకు దళిత యువతికి కడియం ఫౌండేషన్ ఆర్థిక సాయం అందించింది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని రాజవరానికి చెందిన ఎడ్ల రవీందర్, ప్రవళిక దంపతులకు ఇద్దరు పిల్లలు. ప్రవళిక ఇంటర్ పూర్తి చేశాక ఆర్థిక ఇబ్బందులతో నర్సింగ్ కోర్సు చదువ లేకపోయింది. వీరి సమస్యను గుర్తించిన కడియం ఫౌండేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ కడియం కావ్య వారికి ఆర్థిక సాయం అందించేందుకు ముందుకొచ్చారు. ప్రవళిక నర్సింగ్ కోర్సు చదువుకునేందుకు ఆదివారం రూ.10వేలు ఆర్థిక సాయం చేశారు. పేదరికంతో చదువును మధ్యలో ఆపొద్దని, కడియం ఫౌండేషన్ చేయూతనిస్తుందని కావ్య తెలిపారు.

వాయిద్య కళాకారులకు గుర్తింపు కార్డులు ఇస్తున్న రహీంపాషా

వాయిద్య కళాకారులకు గుర్తింపు కార్డులు పంపిణీ

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 10 : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వాయిద్య కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డులను వాయిద్య కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ రహీంపాషా అందించారు. ఆదివారం మండలంలోని సముద్రాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో సుమారు 800మంది వాయిద్య కళాకారులు ఉండగా, మొదటి విడతలో 250మందికి ప్రభుత్వం గుర్తింపు కార్డులను అందించిందన్నారు. దీంతో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యం ఉంటుందన్నారు. కళాకారులను ప్రభుత్వం గుర్తింపు కార్డులను అందించడం హర్షణీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాయిద్య కళాకారులు చట్ల సుధాకర్, అబ్జల్‌మియా, పరశురాములు, అన్నెపు రాజు, గౌస్, సాయిలు, ఖాదర్, రఫీ, ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ మారాలనుకునే వారు పదవులకు రాజీనామా చేయాలి

ముఖ్యకార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ

సమావేశంలో మాట్లాడుతున్న సిందె రామోజీ

కొడకండ్ల, మార్చి 10 : బీఆర్ఎస్ పార్టీ సహకారంతో డీసీసీబీ వైస్ చైర్మన్‌గా పదవిలో ఉన్న కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు యత్నిస్తున్నందున ముందు డీసీసీబీ వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎవరైతే పార్టీ మారాలని భావిస్తున్నారో వారు ముందుగా తమ పదవులకు రాజీనామా చేయాలని రామోజీ డిమాండ్ చేశారు. తెలంగాణ సాధించిన పార్టీ బీఆర్ఎస్ అని, సీఎం కేసీఆర్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో కార్యకర్తలు ముందుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో టీఎస్ఈఐడీసీ సభ్యుడు అందె యాకయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పేరం రాము, జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, రైతు బంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు దీకొండ వెంకటేశ్వర్‌రావు, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు పసునూరి మధూసూదన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మసురం వెంకటనారాయణ, నాయకులు బాకీ ప్రేమ్‌కుమార్, అందె వెంకన్న, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు భూక్యా మంగ్యా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేశగాని సతీశ్, నాయకులు మహ్మద్ షన్నా పాల్గొన్నారు.

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

'మల్లమ్మ సేవలు మరువలేనివి'

రఘునాథపల్లి, మార్చి 10 : సామాజిక సేవలో ఎంతోమందికి సేవ లందించిన నక్క మల్లమ్మ మృతి ప్రజలకు తీరని లోటని పలువురు పేర్కొన్నారు. మండలంలోని ఖిలాషాపురానికి చెందిన మల్లమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శాగ కైలాసం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మల్లమ్మ కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లో అనాథాశ్రమాలు ఏర్పాటు చేసి ఎంతోమందికి సేవలందిస్తున్నారని తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యులను అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కొడిదేటి శంకర్, శాగ వెంకటేశ్, నక్క సురేశ్, గంధమల్ల మహేందర్, నర్సంగం, కన్నారపు లక్ష్మీనారాయణ, యాదగిరి పరామర్శించారు.

హ్యాండ్‌బాల్ పోటీల్లో వేణు ప్రతిభ

బంగారు పతకంతో వేణు

రఘునాథపల్లి, మార్చి 10: మండలంలోని కోమల్లకు చెందిన తాటికొండ వేణు హ్యాండ్ బాల్ పోటీల్లో ప్రతిభ చూపి బంగారు పతకం సాధించాడు. వరంగల్ జిల్లా పైడిపల్లిలో ఈ నెల 8, 9, 10 తేదీల్లో జై జవాన్ జై కిసాన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ బాయ్స్ హ్యాండ్‌బాల్ పోటీలు నిర్వహించారు. వరంగల్ టీమ్‌లో తాటికొండ వేణు ప్రతిభ కనబర్చి గోల్డ్‌మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా గ్రామస్తులు, నాయకులు వేణును అభినందించారు.

మహిళా మత్స్య సహకార సంఘం కమిటీ ఎన్నిక

సమావేశంలో మాట్లాడుతున్న దివ్య

జనగామ చౌరస్తా, మార్చి 10 : జనగామ పట్టణం గిర్నిగడ్డ ఏరియా మహిళా మత్స్య సహకార సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక పెద్దమ్మతల్లి దేవాలయంలో ముదిరాజ్, మత్స్య సంఘం జిల్లా నాయకులు ఇట్టమైన కుమార్, రంపె సత్యనారాయణ, దూసరి భాస్కర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అధ్యక్షురాలిగా పీ రమాదేవి, ప్రధాన కార్యదర్శిగా బోయిని అంజలి, ఉపాధ్యక్షురాలిగా మచ్చ లక్ష్మి, డైరెక్టర్లుగా రంపె లక్ష్మి, పుప్పాల నిర్మల, కాటబోయిన సత్యలక్ష్మి, భాషబోయిన బాలమణి, దూసరి మంగమ్మ, లక్ష్మి ఎంపికయ్యారు. ముఖ్యఅతిథిగా హాజరైన సహకార సంఘం ఆడిట్ అధికారి దివ్య మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. సహకార సంఘాల ద్వారా వ్యాపారాలను సక్రమంగా నిర్వహించి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఆడిటింగ్ ఉన్నప్పుడే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతాయని సూచించారు.

నేటి నుంచి కుష్ఠువ్యాధి నివారణపై సర్వే

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 10 : కుష్ఠు వ్యాధి నివారణలో భాగంగా ఈ నెల 11వ తేదీ నుంచి 14రోజులపాటు గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జనార్దన్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆశవర్కర్లు ఉదయం 6 నుంచి 9గంటల వరకు ఇంటింటికీ వెళ్లి సర్వే చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. ఇంట్లో ఎవరికైనా అనారోగ్య సమస్యలున్నా, చర్మంపై మచ్చలు ఏర్పడినా తెలుసుకుని వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. సర్వే అనంతరం ఇంటి గోడపై మార్క్ చేయాలని ఆశవర్కర్లకు ఆయన సూచించారు.

పేకాట శిబిరంపై టాస్క్‌ఫోర్స్ దాడి

13 మంది అరెస్టు, నాలుగు కార్లు స్వాధీనం

బచ్చన్నపేట, మార్చి 10 : మండలంలోని పోచన్నపేటకు చెందిన వెంకట్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రం వద్ద శనివారం రాత్రి పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేశారు. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్, సీఐ కరుణాకర్, ఎస్సై శరత్ నేతృత్వంలో పేకాట శిబిరంపై దాడి చేశారు. ఆలేరు, భువనగిరి, పెంబర్తి, జనగామ, సిరిపురం గ్రామాలకు చెందిన 13మంది పట్టుబడ్డారు. వీరి వద్ద నుంచి రూ.1.26లక్షల నగదు, నాలుగు కార్లు, ద్విచక్రవాహనం, 12మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను బచ్చన్నపేట పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. పేకాట ఆడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

బచ్చన్నపేట, మార్చి 10 : మండలంలోని ఆలింపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని బచ్చన్నపేట ఏఈ రాజ్‌కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆలింపూర్‌లో సబ్‌స్టేషన్‌లో లోడ్‌కు అనుకూలంగా మరో 5.0 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నందున సోమవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. ఆలింపూర్, వీఎస్సార్ నగర్, దుర్గమ్మగుడి ప్రాంతాల్లోని ఇళ్లకు, వ్యవసాయానికి కరెంట్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, ప్రజలు సహకరించాలని రాజ్‌కుమార్ కోరారు.

స్కాలర్‌షిప్‌నకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ చౌరస్తా, మార్చి 10 : అమెరికా, ఇంగ్లాండ్, స్విట్జర్లాండ్, కెనడా, న్యూజిలాండ్, సింగపూర్, సౌత్ కొరియా వంటి విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించాలనుకొనే జిల్లాకు చెందిన ఎస్సీ విద్యార్థుల నుంచి స్కాలర్‌షిప్‌నకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే అంబేద్కర్ ఓవర్సీస్ విదేశీ విద్యానిధి స్కాలర్‌షిప్ పొందడానికి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే దయానందరాణి ఒక ప్రకటనలో తెలిపారు. వెబ్‌సైట్ ఐడీ https://telanganaepasscbb gov.in ద్వారా అర్హత పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 31లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

కాంగ్రెస్ మండల ఇన్‌చార్జిగా బాల్‌రెడ్డి

బచ్చన్నపేట, మార్చి 10 : కాంగ్రెస్ పార్టీ మండల ఇన్‌చార్జిగా మండలంలోని లక్ష్మాపూర్‌కు చెందిన నూకల బాల్‌రెడ్డిని నియమించారు. ఈ మేరకు డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బాల్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామాల్లో నూతన కమిటీలను ఏర్పాటు చేశామని, వాటి సారథ్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ముందుంటామన్నారు.

బాధితుడికి ఎల్వోసీ అందజేత

నర్మెట, మార్చి 10 : మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన మాచర్ల రాజు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో వైద్య ఖర్చుల కోసం డీసీసీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.2.50లక్షలు మంజూరు చేయించారు. దీనికి సంబంధించిన ఎల్వోసీని ఆదివారం బాధితుడి కుటుంబసభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి, మాజీ జడ్పీటీసీ గాదె మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కుంటి జగన్మోహన్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు చెవుల పరశురాములు, సొసైటీ డైరెక్టర్ కూకట్ల చంద్రమౌళి, పండ్ల బాల్‌నర్సు, సుధాకర్‌రెడ్డి, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఎల్వోసీని అందిస్తున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 10 : మండలంలోని తాటికొండ జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్‌లో 2008-2009లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారంతా ఒక్కచోట చేరి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చదువు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించారు. పాఠశాల గదులను పరిశీలించి నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు మాట్లాడుతూ చదువుకున్న ప్రతి ఒక్కరూ ఉద్యోగాలు సంపాదించలేరని, తాము ఎంచుకున్న రంగంలో గుర్తింపు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేందర్‌రెడ్డి, సర్వర్, రాంచందర్, సుధాకర్, ఉమాదేవి, చారి, వెంకన్న, కందికొండ సంపత్ కుమార్, కుంభోజు రాములు, శోభారాణి, శ్రీధర్‌రెడ్డి, షకీల్, అక్కనపల్లి అంజయ్య, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు
వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం.
జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311806
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నిక

సమావేశంలో మాట్లాడుతున్న పంగ వరలక్ష్మి

జనగామ చౌరస్తా, మార్చి 10 : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రంలోని సాహితీ డిగ్రీ కళాశాలలో ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) సమావేశం నిర్వహించారు. అనంతరం రాష్ట్ర కన్వీనర్‌గా పంగ వరలక్ష్మిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ స్త్రీలపై లైంగిక వేధింపులు, ప్రేమ పేరుతో లైంగికదాడులు, హత్యలు, వరకట్న వేధింపులు పెరిగాయని తెలిపారు. స్త్రీ, పురుష సమానత్వం కోసం మహిళలు ఉద్యమించాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వరకు మహిళలు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సరిత, విజయ, జయమ్మ, రేణుక, అంజమ్మ పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జి పులి గణేశ్‌గౌడ్

పాలకుర్తి, మార్చి 10: సావిత్రిబాయి పూలే సేవలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం ఇన్‌చార్జి పులి గణేశ్‌గౌడ్ అన్నారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గణేశ్‌గౌడ్ మాట్లాడుతూ స్త్రీల విద్యాభివృద్ధి, హక్కుల కోసం కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయిపూలే అన్నారు. కార్యక్రమంలో సలేంద్ర శ్రీనివాస్, మార్గం సాయి సతీశ్‌తేజ, గూడూరు లెనిన్, జమాలొద్దీన్, ఇమ్మడి వీరన్న, మాడరాజు యాకయ్య, రామ్మోహనాచారి, రాపాక రాము, సోమనర్సయ్య, శ్రీనివాస్, తాడూరు రమేశ్, సురేశ్, రవి మహేశ్వర్ పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

నేడు మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర స్థాయి సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న మునిగెల రమేశ్

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 10 : తెలంగాణ మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం సోమవారం జిల్లా కేంద్రంలోని విజయ ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రమేశ్ తెలిపారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో జరిగిన మత్స్యకారుల మండల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర కమిటీ సమావేశం ఉదయం 11 గంటలకు జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్య కారులకు ఆరు గ్యారెంటీలను వర్తింపజేయాలని, రాబోయే వర్షాకాల సీజన్‌లో ఉచితంగా చేప పిల్లలకు బదులు సొసైటీలకు నగదును బదిలీ చేయాలని కోరారు. 50ఏళ్లు నిండిన వారికి పెన్షన్ అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు వడపల్లి రాజు, స్టేషన్‌ఘన్‌పూర్, జఫర్‌గఢ్ మండలాల అధ్యక్షులు చొప్పరి భిక్షపతి, నాయిని రామస్వామి, మండల కార్యదర్శి గోనెల వెంకన్న, కే కిషన్, వెంకటేశ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తెలంగాణ ఉద్యమకారులు

తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలి

హైకోర్టు న్యాయవాది స్వామి

రఘునాథపల్లి, మార్చి 10 : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని టీఎండీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది ననుమాస స్వామి విజ్ఞప్తి చేశారు. 1969లో జరిగిన తొలిదశ తెలంగాణ ఉద్యమంలో అనేక మంది పోరాడిన నేపథ్యంలో ఆయా కుటుంబాలతో ఆదివారం మండలంలోని నిడిగొండలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ.25వేల పింఛన్ ఇస్తామని కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టారని గుర్తు చేశారు. అదే పార్టీ అధికారంలోకి వచ్చినందున అమలు చేయాలని స్వామి కోరారు. 1969లో వందలాది మంది ఉద్యమకారులు జైలు జీవితం గడిపి అనేక కష్టాలు అనుభవించారన్నారు. దీనిపై వారు హైకోర్టులో పిల్ దాఖలు చేశారని తెలిపారు. స్పందించిన న్యాయస్థానం 2023 ఫిబ్రవరి 7న సానుకూలంగా ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఉమ్మడి వరంగల్, నల్లగొండ, అదిలాబాద్ జిల్లాల్లో మరో 100మంది ఉద్యమకారులు ఉన్నారని, వారితో మరో పిటిషన్ దాఖలు చేస్తామని స్వామి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి ఉద్యమకారుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఉద్యమకారులు ఎలపాటి రాంరెడ్డి, కేమిడి వీరారెడ్డి, రాజేశ్వర్‌రావు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.